## ఆది శంకర మఠంలో గణపతి పూజ



మఠంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఆగస్టు 11:** ఆది శంకర మఠంలో గణపతి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్‌లోని ఆది శంకర మఠంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో అందరి ఇండ్లలో శుభం జరగాలని పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సాయి త్రిశక్తి ఆలయంలో శ్రీ చక్ర లక్ష కుంకుమార్చన



మాట్లాడుతున్న త్రిశక్తిపీఠం అధినేత శ్రీ రవీంద్రాచార్యులు

**కాప్రా, ఆగస్టు 11:** ఉప్పల్‌లోని శ్రీ సాయి త్రిశక్తి ఆలయంలో శ్రీ చక్ర లక్ష కుంకుమార్చన వేడుక ఆదివారం వైభవంగా జరిగింది. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా త్రిశక్తి పీఠం అధినేత శ్రీ రవీంద్రాచార్యులు,శ్రీ హేమంత్ సాయికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రాహ్మణ సంక్షేమవేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసులు, మహిళా ఉపాధ్యక్షురాలు పావనీశర్మ, ఉజ్వల,శారద, రమాదేవి, భువనేశ్వరి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ నేరెళ్ల మల్లికార్జునరావు, చోడవరపు శ్రీనివాసరావు, వేణుగోపాల్ సహా 400 మంది మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్తులో మేడ్చల్..!

- చిత్తవుతున్న యువత
- ఏవోబీ నుంచి తరలివస్తున్న గంజాయి
- తెలివిమీరి వినియోగదారులకు సరఫరా
- ఉలిక్కిపాటుకు గురి చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రమేయం

**మేడ్చల్, ఆగస్టు 11:** మేడ్చల్‌లో గంజాయి గుప్పుమంటుంది. యువత బతుకులు ఆ మత్తులో చిత్తవుతున్నాయి. గంజాయి స్మగ్లర్లు వినూత్న పద్ధతుల్లో గంజాయి దిగుమతి చేస్తూ ఎక్సైజ్, పోలీసు అధికారులకు సవాలు విసురుతున్నారు. ఇటీవల స్విగ్గి బ్యాగులో రవాణా అవుతూ పట్టుబడిన గంజాయి ఇందుకు ఊతం ఇస్తుంది. మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో గంజాయి వినియోగం విరివిగా జరుగుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నగరానికి ముఖ ద్వారంగా ఉన్న మేడ్చల్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా ఒరిస్సా, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, నేపాల్, రాజస్థాన్ తదితర ప్రాంతాల నుంచి ఉపాధి బాటలో తరలివస్తున్నారు. వారిలో కొందరు గంజాయి వినియోగిస్తుండగా, మరికొంత మంది రవాణా చేస్తూ విక్రయిస్తున్నట్టు సమాచారం. అలాగే మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, మండలంలో ఉన్న ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో 20వేలకు పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు. వారిలో కింద గంజాయి బారినపడుతున్నట్టు తెలుస్తుంది. ఏవోబీ నుంచే ఎక్కువగా మేడ్చల్ ప్రాంతానికి గంజాయి రవాణా జరుగుతున్నట్టు తెలుస్తుంది. పట్టుబడుతున్న గంజాయి కేసులను దర్యాప్తు చేస్తుంటే ఇదే విషయం వెల్లడవుతుంది. కొన్ని నెలల కిందట మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో నివాసం ఉండే స్థానికేతరుడు ఒరిస్సా నుంచి బస్సులో ఎంజీబీఎస్‌కు గంజాయిని తరలించి, అక్కడ నుంచి బైక్‌పై మేడ్చల్‌కు తీసుకు వస్తుండగా పట్టుకున్నారు. మేడ్చల్‌తో పాటు శామీర్‌పేట, జవహర్‌నగర్, కీసర తదితర ప్రాంతాల్లో కూడా గంజాయి పట్టుపడుతున్న ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి.



మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలో గంజాయితో పట్టుబడిన యువకులు(ఫైల్)

### విద్యార్థుల ప్రమేయం

మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల వెలుగు చూసిన రెండు ఘటనలు సమాజాన్ని కలవర పెడుతున్నాయి. ఉన్నత విద్యనభ్యసించి, సమాజంలో పురోభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన విద్యార్థులు గంజాయితో పట్టుపడటం ఆందోళనకు కల్గిస్తోంది. గత నెల 26న స్విగ్గి బ్యాగులో సుతారి గుణశేఖర్(22), శరత్(23) 8.6 కిలోల గంజాయిని తరలిస్తుండగా మేడ్చల్ పారిశ్రామిక ప్రాంత చెక్‌పోస్టు సమీపంలో పట్టుకున్నారు. వారిని విచారించగా మరో ముగ్గురు అభిరామ్(21), ఆదిత్య వర్ధన్(22), కటికెల వినయ్(24)కు రవాణా, విక్రయంలో ప్రమేయం ఉన్నట్టు గుర్తించారు. వారి నుంచి మరో 4.4 కిలోల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరంతా ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. అలాగే జులై 24వ తేదీన గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మహంకాళి కాలనీలో 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, కార్తీక్, అరుణ్‌బాబు, కోమల్‌ను రిమాండ్‌కు తరలించారు. ఇందులో ఒక విద్యార్థిని స్థానికంగా ఉన్న కళాశాలలో ఇంజినీరింగ్ చదివిన విద్యార్థిగా గుర్తించారు. మేడ్చల్ పట్టణంలో పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గంజాయితో తయారు చాకెట్లను యువత వినియోగించినట్టు తేలింది. వారి నుంచి 600 గ్రాముల గంజాయిను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరు నెలల కాలంలో మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసుల్లో 20.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జూన్ 28వ తేదీన శామీర్‌పేట పోలీస్‌లు ఔటర్ రింగురోడ్డు మీదుగా తరలిస్తున్న 33 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. ఇందుకు బాధ్యులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గెడెల సతీష్ (34), కొరడా సాయికుమార్(26), బండారు శివకుమార్(27), ఒరిస్సాకు చెందిన శివను గుర్తించారు. పోలీసులు విచారణలో వారు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చినట్టు తేలింది.

### విరివిగా వినియోగం

మేడ్చల్ పట్టణం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ, మైసమ్మగూడలోని నిర్జన ప్రదేశాల్లో గంజాయిని యువత వినియోగిస్తున్నట్టు సమాచారం. కంపెనీల్లో పనిచేసే స్థానికేతరులతో పాటు యువత, విద్యార్థులు చిన్న చిన్న ప్యాకెట్లలో లభించే గంజాయిని సిగిరెట్లలో నింపి వినియోగిస్తున్నట్టు తెలుస్తోంది.

### తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

విద్యార్థులు, యువతపై నిరంతరంగా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి. వారి ప్రవర్తనలో వస్తున్న తీరును గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలి. సెల్‌ఫోన్‌లు, స్నేహితులపై నిఘా పెట్టాలి. లేదంటే ఉన్నత భవిష్యత్ నాశనం అవుతుంది. మేడ్చల్ ప్రాంతంలో ఆరు నెలల కాలంలో 5 గంజాయి కేసులు నమోదు కాగా 20.6 కిలో గంజాయి లభ్యమైంది. ఇటీవల పట్టుబడిన గంజాయి కేసులో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించాం. వారిపై విచారణ కొనసాగుతోంది. త్వరలో కళాశాలల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నాం.

**-నవనీతా రెడ్డి, మేడ్చల్ ఎక్సైజ్ సీఐ**

## కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

**కీసర, ఆగస్టు11:** శ్రావణమాసోత్సవంలో కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామివారికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE : MEDCHAL MALKAJGIRI COURTS : AT MALKAJGIRI
E.P. No. 35 OF 2023
(Old Number EP No..85/2017 on the file of III A.D.J. Ranga Reddy District, at L.B.Nager.)
Between:
Saket Engineers Pvt. Ltd., ...Decree Holder
And
Sri.Balvinder Singh ...Judgment Debtor
TO
Sri.Balvinder Singh, S/o. M. Huzur Singh, Plot No 67 as per Mithila Master Plan, (SAKET) and Plot No.73 (HUDA) "SAKET" Kapra, Near E.C.I.L. Post, Hyderabad-500062. ..Judgmenet Debtor
**NOTICE**
Please Take Notice that, the above Execution Petition filed by the above named Decree Holder against you, got transferred to the Court of the Hon'ble Principal District & Sessions Judge, Medchal Malkajgiri District at Malkajgiri from the Hon'ble III District & Sessions Judge, R.R.District at L.B.Nagar and further got renumbered as E.P.No. 64 OF 2023.
So, as per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court on the **02nd Day of September 2024,** in default of your appearance the above Execution Petition will be heard and determined in your absence
"BY THE ORDER OF THE HON" BLE COURT"
Sd/-**G.A.PADMANABHA RAO**
Counsel for Decree Holder. #11-12-222, Road No.4, Sri Ramakrishnapuram, HYDERABAD-500 102. Cell No: 9885836922.

IN THE COURT OF THE HON'BLF PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE: MEDCHAL MALKAJGIRI COURTS : AT MALKAJGIRI
E.P. N. 64 OF 2023
(Old Number EP No. 86/2017 on the file of III A.D.J Ranga Reddy District, at L.B. Nagar)
**Between:**
Saket Engineers Pvt. Ltd., ...Decree Holder,
And
Sri. Balvinder Singh ...Judgment Debtor
TO
Sri.Balvinder Singh, S/o., M. Huzur Singh, Plot No 69 as per Mithila Master Plan, (SAKET) and Plot No.75(HUDA) "SAKET" Kapra, Near E.C.I.L. Post, Hyderabad-500 062 ...Judgment Debtor.
**NOTICE**
Please Take Notice that, the above Execution Petition filed by the above named Decree Holder against you, got transferred to the Court of the Hon'ble Principal District & Sessions Judge, Medchal Malkajgiri District at Malkajgiri from the Hon'ble III District & Sessions Judge, R.R.District at L.B.Nagar and further got renumbered as E.P.No. 64 OF 2023.
So, as per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court on the **02nd Day of September, 2024,** in default of your appearance the above Execution Petition will be heard and determined in your absence.
BY THE ORDER OF THE HON'BLE COURT
Sd/-**G.A.PADMANABHA RAO**
Counsel for Decree Holder. #11-12-222, Road No.4, Sri Ramakrishnapuram, HYDERABAD-500 102. Cell No: 9885836922.

IN THE COURT OF THE HON 'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI COURTS : AT MALKAJGIRI
EP. No. 65 OF 2023
(Old Number EP No. 87/2017 on the file of III A.D.J Ranga Reddy District, at L.B. Nagar.)
Between:
Saket Engineers Pvt. Ltd., ...Decree Holder
And
Sri Balvinder Singh. ...Judgment Debtor
TO
Sri Balvinder Singh, S/o. M. Huzur Singh, Plot No 69 as per Mithila Master Plan, (SAKET) and Plot No.75 (HUDA) "SAKET" Kapra, Near E.C.I.L. Post, Hyderabad-500 062. ...Judgment Debtor.
**NOTICE**
Please Take Notice that, the above Execution Petition filed by the above named Decree Holder against you got transferred to the Court of the Hon'ble Principal District & Sessions Judge, Medchal Malkajgiri District at Malkajgiri from the Hon'ble III District & Sessions Judge, R.R.District at L.B.Nagar and further got renumbered as E.P.No. 65 OF 2023.
So, as per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court on the **02nd Day of September, 2024,** in default of your appearance the above Execution Petition will be heard and determined in your absence.
"BY THE ORDER OF THE HON'BLE COURT"
Sd/-**G.A.PADMANABHA RAO**
Counsel for Decree Holder. #11-12-222, Road No.4, Sri Ramakrishnapuram, HYDERABAD-500 102. Cell No: 9885836922.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE: MEDCHAL MALKAJGIRI COURTS : AT MALKAJGIRI
E.P. No. 66 OF 2023
(Old Number EP No.88/2017 on the file of III A.D.J. Ranga Reddy District, at L.B.Nagar.)
Between:
Saket Engineers Pvt. Ltd. ...Decree Holder
And
Mrs.Baljit Kaur ...Judgment Debtor
TO
Mrs. Baljit Kaur, W/o. Sri Balvinder Singh, Plot No.70 as per Mithila Master Plan, (SAKET) and Plot No 76(HUDA) SAKET Kapra, Near E.C.I.L, Post, Hyderabad-500-062, Ranga Reddy District.
...Judgment Debtor.
**NOTICE**
Please Take Notice that, the above Execution Petition filed by the above named Decree Holder against you, got transferred to the Court of the Hon'ble Principal District & Sessions Judge, Medchal Malkajgiri District at Malkajgiri from the Hon'ble III District & Sessions Judge, R.R.District at L.B.Nagar and further got renumbered as E.P.No. 66 OF 2023.
So, as per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court on the **02nd Day of September, 2024,** in default of your appearance the above Execution Petition will be heard and determined in your absence.
"BY THE ORDER OF THE HON'BLE COURT"
Sd/-**G.A.PADMANABHA RAO**
Counsel for Decree Holder. #11-12-222, Road No.4, Sri Ramakrishnapuram, HYDERABAD-500 102. Cell No: 9885836922.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



ఉద్దెమర్రిలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు



జవహర్‌నగర్‌లో బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య

**జవహర్‌నగర్, ఆగస్టు 11:** బోనాలు పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో బోనాల పండుగను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మాజీ మేయర్ మేకల కావ్య బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అయ్యప్ప, కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సంగీతారాజశేఖర్, సతీష్‌కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, ఉద్యమకారుడు సుధాకర్‌చారి, నాయకులు ప్రసాద్, నవీన్‌గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

### ఉద్దెమర్రిలో ఘనంగా బోనాలు

**మేడ్చల్:** మూడుచింతపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో ఆదివారం బోనాలు పండుగ ఘనంగా జరిగింది. గ్రామ దేవతలైన బంగారు మైసమ్మ, ఎల్లమ్మకు డప్పు చప్పుళ్లు, శివసత్తుల శిగాల మధ్య ఆదివారం మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి, సమర్పించారు. అనంతరం ఒడి బియ్యం, దూప, దీప నైవేద్యాలను సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు.

### స్వర్ణగిరిని దర్శించుకున్న మల్లారెడ్డి

మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదివారం భువనగిరిలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులు, నాయకులతో కలిసితో ఆదివారం దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### ఎమ్మెల్యేకు ఆహ్వానం

శామీర్‌పేటలో నూతన నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠానకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఆదివారం ఆహ్వాన కమిటీ సభ్యులు సుదర్శన్, బాబు, అశోక్, భూమి రెడ్డి, ఐలయ్య యాదవ్, రమేశ్, ఉప్పలయ్య, నవీన్, శ్రీకాంత్, పవన్, మహేశ్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## బీఆర్‌ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా భాస్కర్ యాదవ్



భాస్కర్ యాదవ్

**మేడ్చల్, ఆగస్టు 11 :** భారత రాష్ట్ర సమితి మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా భాస్కర్ యాదవ్ నియామకం అయ్యారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. భాస్కర్ యాదవ్ మేడ్చల్‌లో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించి నేత. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం అధికారంలోకి రాగానే ఒక మారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవులను ఇచ్చింది. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా నియమించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, నియామకానికి సహకరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

**నాచారం,చిలుకానగర్‌లో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బండారి శంకుస్థాపన**



చిలుకానగర్ డివిజన్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**కాప్రా, ఆగస్టు 11:** ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ భవానీనగర్, వీఎస్‌టీ కాలనీల్లో మొత్తం రూ.20లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.అదేవిధంగా చిలుకానగర్‌లో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే రూ.54 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిలుకానగర్‌లో గత మూడేండ్లుగా రూ.75కోట్లతో అభివృద్ధిపనులు చేపట్టామన్నారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, వి.బి.నర్సింహ, ఎద్దుల కొండల్‌రెడ్డి,గోల్కొండ జగన్, మహిళానాయకురాళ్లు, బీఆర్‌ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, తదితరు పాల్గొన్నారు.

## బాలుడి ఔదార్యం..

**పోలీస్ స్టేషన్‌కు సైకిల్‌ను అందజేసిన బాలుడు నిఖిల్**



సీఐ నాగరాజుకు సైకిల్‌ను అందజేస్తున్న బాలుడు నిఖిల్

**జవహర్‌నగర్, ఆగస్టు 11:** రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు పోలీసులు సైకిళ్లపై వీధుల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసుకుంటూ... పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లోని పోలీసు సిబ్బంది ప్రతి రోజూ కాలనీలల్లో సైకిళ్లపై పెట్రోలింగ్ చేస్తూ కమ్యూనిటీ మీటింగ్‌లు పెడుతున్నారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాప్రాల్ శాలివాహన ఎన్‌క్లేవ్‌లో భాస్కరన్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు వాళ్లు తిరుగున్నది గమనించిన బాలుడు నిఖిల్ మా ఇంట్లో ఉన్న సైకిల్‌ను పోలీసులకు అప్పగిస్తే ప్రజలకు మరింత సేవలు సులభమవుతాయని ఆలోచించాడు. భాస్కరన్ కుమారుడు నిఖిల్ స్థానికంగా 4వ తరగతి చదువుతున్నాడు. ఇంట్లో ఉన్న సైకిల్‌ను పోలీసులకు అప్పగిస్తే బాగుంటుందని తన తండ్రి భాస్కరన్‌ను అడగ్గా... అతి చిన్నవయస్సులోనే సమాజంపై ఉదారతను చాటుకోవడం గొప్పదని భావించి ఆదివారం జవహర్‌నగర్ సీఐ నాగరాజుకు బాలుడు నిఖిల్ సైకిల్‌ను అందజేశారు. బాలుడు ఉదారతను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాముడు నాయక్ పాల్గొన్నారు.

## జాతీయ స్కేటింగ్‌లో..
## సత్తా చాటిన బోడుప్పల్ విద్యార్థులు



సత్తా చాటిన కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

**బోడుప్పల్, ఆగస్టు11:** జాతీయ స్కేటింగ్ క్రీడలో బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు.ఇండియా స్టేట్ క్రీడలు 2024ఓపెన్ నేషనల్‌లో ఈనెల 9న నిర్వహించిన టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలనుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో తెలంగాణ రూరల్ స్కేటింగ్ అసోసియేషన్ నుంచి బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి పాల్గొని జూనియర్ కేటగిరిలో కాంస్య పతకం, క్యాడెట్ కేటగిరిలో మరో కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**మేడ్చల్:** నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ 16 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈనెల 9వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం వరకు నిర్వహించారు. ఉత్సవాల చివరి రోజున శ్రీ పోచమ్మ, శ్రీ భవానీ శంకర స్వామి వారికి అభిషేకం, మండప పూజలు, మహదాశీర్వచనం, సాయిధామం-సాయిదత్త పీఠాధిపతులు శ్రీ స్వామి శ్రీరామానంద ప్రభూ ప్రవచనం, మధ్యాహ్నం హారతి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వార్షికోత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ, అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్నం రాజు శ్రీనివాస్, అధ్యక్షుడు హరగోపాల్, ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబు, సభ్యులు వెకంటేశ్వరరావు, రంగారావు, శ్రీనివాస్, రమేశ్, కమలాకర్ రెడ్డి, వేదవతి, రాంచందర్, రాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

## మాజీ ఎమ్మెల్యేకు ఎంపీ ఈటల పరామర్శ



**రామంతాపూర్,ఆగస్టు11 :** కాలుకు గాయమై నొప్పితో బాధపడుతున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్‌ను ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అతని నివాసంలో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**మేడ్చల్:** మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన మల్లేశ్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును ఆదివారం కౌన్సిలర్ ఉమానాగరాజు లబ్ధిదారుడు మల్లేశ్ కుమారుడు నవీన్‌కు అందజేశారు.

## ఆకట్టుకున్న భరతనాట్యం

**రామంతాపూర్,ఆగస్టు 11:** ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం జరిగిన చిన్నారుల భరతనాట్యం ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. పుష్పాంజలి,గణేశ పంచరత్నం, గజవదన,కృష్ణం కలయసఖీ,అన్నమాచార్య కీర్తనలు,కంజదళాయ తాక్షి స్తోత్రం తదితర కీర్తనలు అలరించాయి.కళాకారులు స్వాతిక, వైష్ణవి, కార్తీక, నిత్యశ్రీ, శరణ్య,కావ్యశ్రీ, మహేశ్వరి, భార్గవి, కీర్తన, గుంజన్ ,సంకీర్తన, మంజుల, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ శిల్పారామంలో చిన్నారుల భరతనాట్య భంగిమలు

## నేడు కీసరకు అంబేద్కర్ మునిమనువడి రాక

**కీసర, ఆగస్టు 11:** కీసర ప్రధాన చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం ఉదయం 11గంటలకు అంబేద్కర్ మునిమనువడు యశ్వంత్ అంబేద్కర్ చేతుల మీదుగా జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయపార్టీల నేతలు, అంబేద్కర్ సంఘం నాయకులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తా

**మియాపూర్, ఆగస్టు 11 :** రాష్ట్రంలోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టుల సొంత ఇంటి కలను నెరవేర్చడా నికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఇప్పటికే కేటాయించిన స్థలంలో ఇండ్ల నిర్మాణానికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చందానగర్‌లోని సర్వే నంబర్ 174 లో జర్నలిస్టులకు ఎకరం స్థలం కేటాయించి ఎన్నికలకు ముందు ఇండ్లనిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా సేవలందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా విలేకరులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కాగా తమకు స్థలం కేటాయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు విలేకరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు పైళ్ల విఠల్‌రెడ్డి,టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి ఉన్నారు.

## గెట్ టూ గెదర్ విత్ కార్పొరేటర్



బన్నాల ప్రవీన్‌ను సన్మానిస్తున్న రాఘవేంద్రనగర్ కాలనీ వాసులు

**రామంతాపూర్,ఆగస్టు 11 :** చిలుకానగర్ డివిజన్‌లోని రాఘవేంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కౌశిక్ సోమేశ్ ఏర్పాటు చేసిన గెట్ టూ గెదర్ విత్ కార్పొరేటర్‌కు బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ హాజరైనారు. పలు సమస్యలను ఆయనకు వివరించారు.కాలనీలో ప్రభుత్వం నుంచి 243 గజాల స్థలం కేటాయించినందుకు కాలనీ సభ్యులు ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్‌కు, బన్నాల ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. కమ్యునిటీ హాల్ కోసం నిధులు కేటాయించాలని కోరారు.రోడ్డు నంబర్ 3,5,9లలో కొత్త రోడ్లు వేయాలన్నారు.హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.పలు సమస్యలు వివరించారు. ఈకార్యక్రమంలో పలు వురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ

**ఘట్‌కేసర్,ఆగస్టు11:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్‌లో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం గ్రామ పూజారుల చేతుల మీదుగా కన్నుల పండుగగా జరిగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని,కాంగ్రెస్ నాయకులు జంగయ్య యాదవ్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాకృష్ణ పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు జరిపారు.



విగ్రహ ప్రతిష్ఠలో ప్రజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు